వరంగల్‌లో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

ఎమ్మెల్యే నరేందర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఆర్యవైశ్యమిత్ర బృందం సభ్యులు

గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నరేందర్

నగరంలో పోలీసుల కవాతు

పోచమ్మమైదాన్, అక్టోబర్ 22 : వరంగల్‌లోని పలు ప్రాంతాల్లో పోలీసులు ఆదివారం సాయంత్రం కవాతు నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా మట్టెవాడ, ఇంతెజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్ల పరిధిలోని పోలీసులు కవాతు చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నుంచి జెమిని టాకీసు సెంటర్, పాపయ్యపేట చమన్, పోస్టాఫీసు సెంటర్, మండిబజార్, పోచమ్మమైదాన్, ఎంజీఎం మీదుగా కవాతు కొనసాగింది. వరంగల్ ఏసీపీ బోనాల్ కిషన్ ఆధ్వర్యంలో జరిగిన కవాతులో మట్టెవాడ సీఐ వెంకటేశ్వర్లు, ఇంతెజార్‌గంజ్ సీఐ శ్రీనివాస, ఎస్సై నవీన్, కుమార్ పాల్గొన్నారు.

హసన్‌పర్తి మండలంలో కార్డన్ సెర్చ్

హసన్‌పర్తి, అక్టోబర్ 22 : మండలంలోని ముచ్చర్ల, నాగారం, సూదన్‌పెల్లి గ్రామాల్లో హసన్‌పర్తి పోలీసులు, బీఎస్ఎఫ్ పోలీసులతో కలిసి ఆదివారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజ్, సీఐ తుమ్మ గోపి, ఎస్సైలు అశోక్‌కుమార్, వలి, సురేశ్‌కుమార్, రాజు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నరేందర్‌కే మా పూర్తి మద్దతు

ఎమ్మెల్యే నన్నపునేనిని కలిసిన ఆర్యవైశ్య మిత్ర బృందం, మున్నూరుకాపుకులస్తులు

గిర్మాజీపేట, అక్టోబర్ 22 : వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌కే మా పూర్తి మద్దతు అని, ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వెంటే ఉండి తన గెలుపునకు కృషి చేస్తామని ఆర్యవైశ్య మిత్ర బృందం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్, వరంగల్ గ్రేన్ మార్కెట్ వ్యాపార, వాణిజ్యాలకు చెందిన మున్నూరుకాపు కులస్తులు తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే నరేందర్ బీ-ఫామ్ అందుకున్న సందర్భంగా వారు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌ను వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో మిత్ర బృందం కోశాధికారి దొడ్డ మోహన్‌రావు, మంచాల కృష్ణమూర్తి, తోట నరసింహారావు, బొజ్జ వెంకన్న, రాజమౌళి, శ్యాంబాబు, శ్రీరాం, రవీందర్ పాల్గొన్నారు. అలాగే, గిర్మాజీపేట మార్కండేయవీధిలోని శ్రీ దేవి నవరాత్రి ఉత్సవ కమిటీ, చార్‌బౌళీలోని డీఎస్‌కే సంతోష్ ఆధ్వర్యంలో కొలువుదీరిన అమ్మవారిని ఎ మ్మెల్యే నరేందర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ బాలిన సురేశ్, డివిజన్ అ ధ్యక్షులు, యూత్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు. 23వ డివిజన్‌కు చెందిన పలువురు బీజేపీ నాయకులకు ఎమ్మెల్యే నరేందర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ సంక్షేమ ఫలాలు, పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరిన నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటానని..రాబోయే ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగిరేలా ప్రతీ కార్యకర్త కష్టపడాలని కోరారు. బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

దివిటిపల్లిలో ఎన్నికల అధికారులు పట్టుకున్న టిఫిన్‌బాక్స్‌లు

దివిటిపల్లిలో ఎన్నికల అధికారుల తనిఖీ

పట్టుబడిన టిఫిన్ బాక్స్‌లు, వాటర్ బాటిల్స్

వర్ధన్నపేట, అక్టోబర్ 22 : మండలంలోని దివిటిపల్లిలో టిఫిన్‌బాక్స్‌లు, వాటర్ బాటిల్స్‌ను ఆదివారం పట్టుకున్నట్లు ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి సురేశ్‌కుమార్ తెలిపారు. గ్రామంలోని నిరంజన్ ఇంట్లో టిఫిన్ బాక్స్‌లు ఉన్నట్లు సమాచారం వచ్చిందని, దీంతో ఆకస్మికంగా నింజన్ ఇంట్లో తనిఖీ చేయగా 168 బ్యాగులు, 254వాటర్ బాటిల్స్, 253 టిఫిన్‌బాక్స్‌లు లభించినట్లు తెలిపారు. వాటిని స్వాధీనం చేసుకొని ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చామని సురేశ్‌కుమార్ తెలిపారు. ఈ దాడిలో ఎన్నికల అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

సంగెం, అక్టోబర్ 22 : సంగెం మండలంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో బతుకమ్మ ఆడే స్థలాల వద్ద ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు అన్ని ఏర్పాట్లు చేశారు. విద్యుద్దీపాలను ఏర్పాటు చేశారు. చెరువుల వద్దకు వెళ్లేందుకు మహిళలకు, యువతులకు దారి వెంబడి లైట్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహిళలు, యువతులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి డప్పుచప్పుళ్లు, డీజేలతో చెరువుల వద్దకు తరలివెళ్లి అక్కడ ఆడిపాడారు. గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. చిన్ననాటి స్నేహితులు బతుకమ్మల వద్ద కలుసుకుని యోగక్షేమాలను తెలుసుకున్నారు.

మొండ్రాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన బతుకమ్మ

చింతలపల్లిలో పెద్ద బతుకమ్మ వద్ద ఆడుతున్న మహిళలు

ఎక్స్‌కవేటర్ దగ్ధం

ఎల్కతుర్తి, అక్టోబర్ 22 : మండలంలోని కోతులనడుమ గ్రామంలో ఆదివారం ప్రమాదవశాత్తు ఇంజిన్‌లో మంటలు చెలరేగడంతో ఎక్స్‌కవేటర్ దగ్ధమైంది. స్థానికులు తెలిపిన ప్రకారం... నేషనల్ హైవే 563రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఆదివారం ఉదయం రోడ్డు పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు ఎక్స్‌కవేటర్ ఇంజిన్‌లో నుంచి మంటలు చెలరేగాయి. గమనించిన డ్రైవర్ మంటలను ఆర్పే ప్రయత్నం చేయడంతోపాటు ఫైరింజన్‌కు సమాచారం అందించాడు. ఫైరింజన్ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకొని మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అయితే అప్పటికే పూర్తిగా కాలిపోయింది. కాలిపోయిన ఎక్స్‌కవేటర్ విలువ సుమారుగా రూ.60లక్షల వరకు ఉంటుందని తెలిపారు.

దగ్ధమైన ఎక్స్‌కవేటర్

గుడుంబా పట్టివేత

గీసుగొండ, అక్టోబర్ 22 : గుడుంబా విక్రయిస్తున్న వ్యక్తిని శనివారం రాత్రి టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నట్లు సీఐ పెండ్యాల దేవేందర్ తెలిపారు. 16వ డివిజన్ జాన్‌పాక గ్రామంలో ఓ కిరాణం షాపులో భూక్యా కొమ్మాలు గుడుంబా విక్రయిస్తుండగా పక్కా సమాచారంతో పట్టుకున్నట్లు తెలిపారు. అతని వద్ద నుంచి 10లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ వెంకన్న పాల్గొన్నారు.

దుర్గాదేవిగా అమ్మవారు

పాలకుర్తి, అక్టోబర్ 22 : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో దేవీ నవరాత్రోత్సవాలు కనుల పండువగా నిర్వహించారు. లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఉత్సవాలు ఘనంగా జరిపారు. ఆదివారం అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. నిర్వాహకులు అభిషేకం, అర్చనలు, కుంకుమార్చన, చండీ హోమం చేశారు.

దుర్గామాత మండపాల వద్ద అన్నదానం

బచ్చన్నపేట, అక్టోబర్ 22 : మండలంలోని పలు గ్రామాల్లో దుర్గామాత మండపాల వద్ద ఆదివారం నిర్వాహకులు అన్నదానం చేశారు. ఆలీంపూర్‌లోని ముదిరాజ్ వాడలో అన్నదాన కార్యక్రమాన్ని సర్పంచ్ నరెడ్ల బాల్‌రెడ్డి ప్రారంభించారు. అలాగే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సంపత్, జంపయ్య, శ్రీకాంత్, బాలరాజు, నాగరాజు, అనిల్‌కుమార్, రాకేశ్‌రెడ్డి, దశమంత్‌రెడ్డి, శ్రీను, కనకారెడ్డి, శ్రీకాంత్, రాజు, బాలయ్య, ఉపేందర్, నర్సింహులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

HMDA అప్రూవ్డ్ ప్లాటు

★ దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

SHOP FOR RENT

★ Shop for Rent at R.N.T. Road, Chowrastha, Warangal, Telangana. Shop at Gold Merchant Area. Cell: 8247484904.
NT-320420

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565